కోనరావుపేట: సుద్దాలలో మహిళా సంఘం భవన శిలఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోనరావుపేట, జనవరి 24: గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనరావుపేట మండలం సుద్దాలలో ₹20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన, ₹6 లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనం, ₹2.60 లక్షలతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి బుధవారం ప్రారంభించి, మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తుందని తెలిపారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ దేవలక్ష్మి, ఎంపీటీసీ మమత, వైద్యాధికారి వేణుమాధవ్, ఉప సర్పంచ్ నాగరాజు ఉన్నారు.

చేపలను సబ్సిడీపై అందిస్తాం

వేములవాడ, జనవరి 24: మార్కెట్‌లో డిమాండ్ ఉన్న చేపలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానానికి బుధవారం ఆయన హాజరయ్యారు. అలాగే బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని పట్టణంలోని తన నివాసంలో విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

తెలంగాణ చౌక్, జనవరి 24: బాలికలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని విప్ ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆకాక్షించారు. జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించగా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి హాజరయ్యారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఎంపీపీలు స్వరూపారాణి, మానస, డీఈవో రమేశ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ పద్మజ ఉన్నారు.

సర్పంచ్‌పై ఫిర్యాదు

కోనరావుపేట, జనవరి 24: మర్తనపేట సర్పంచ్ వంశీకృష్ణరావుపై మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతిగౌడ్ తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావుకు ఫిర్యాదు చేశారు. వంశీకృష్ణరావు సర్పంచ్‌గా కొనసాగుతూనే, రేషన్ డీలర్‌గా పని చేస్తున్నారన్నారు. కొలనూర్ శివారులో ఆయన రైస్‌మిల్లు కూడా ఉందని, ఇటీవల అందులో రేషన్ బియ్యం పట్టుబడ్డాయని తెలిపారు. వీటిపై విచారణ జరిపించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక

వేములవాడ రూరల్, జనవరి 24: వేములవాడ మండల పరిషత్ ఆవరణలో పీఆర్‌టీయూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా టేకుమల్ల శ్రీకాంత్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా హరేందర్‌రెడ్డి, జయసేన రెడ్డి, సుభాష్ రెడ్డి, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా శిరోమణి, వైదేహి, కల్పన, జిల్లా ఉపాధ్యక్షులుగా భానుతేజ, రమేశ్, వెంకటరమణ, రమేశ్, శ్రీనివాస్, విశ్వనాథ్, మునీర్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా సరోజ, సుష్మ, సుమ, కార్యదర్శులుగా భానుప్రకాశ్, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథ్, ఆకుల శ్రీనివాస్, అనిల్, మహేశ్, అంజయ్య, మహిళా కార్యదర్శులుగా వాణి, నవ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAKAM DAMODER, S/o. Rakam Narasaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post, Godavarikhani, Ramagundam, Peddapalli-505 214, TS. Changed My Name as "RAKAM DAMODAR". NT-319344

★I, DEVARAKONDA BHARATH, S/o. Devarakonda Vijay Kumar, R/o. 21-2-87/10, Markandeya Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209, TS. Changed My Name as "DEVARAKONDA BHARATH KUMAR". NT-319344

★I, ANNAJI SWAPNA, W/o. Seepelly Omkara Swamy, R/o. 7-1-9/3/1, G.M. Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209. After Marriage, I Changed My Name as "SEEPELLY PADMA". NT-319344

★I, ENUGULA ANIL KUMAR, S/o. Malla Reddy, R/o. 1-51, Banjarupalli, Dharmaram, Peddapalli, T.S. Changed My Name as ENUGU ANJI REDDY S/o. Malla Reddy. NT-319346

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ జాజ్జరి నాగరాజు, S/o దేవయ్య, గుండారం (పి.ఆర్), తిమ్మాపూర్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, ప్లాట్ నెం'లు: 101 & 102 కలిపి మొత్తం విస్తీర్ణం: 300 చ।।గ।।, దీని సర్వే నెం: 412, గొల్లపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ గుండ్లపెల్లి రాంబాబు, S/o హన్మంతు, శాంతినగర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 363 చ।।గ।।, దీని సర్వే నెం: 54, సారంపల్లి గ్రామం, తంగళ్ళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ పడిగేల దీపిక, W/o అనిల్ కుమార్, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC ఇల్లు H.No. 2-58, దీని యొక్క విస్తీర్ణం: 180 చ।।గ।।, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రభుత్వం మారె..
ప్రలోభాలు మొదలాయె..

- మీకు జాగ కావాలా..? ఇల్లు కావాలా..? ఏదంటే అది ఇప్పిస్తం
- గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల దళారీ దందా
- ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో మొదలు
- పోడు భూమి పేరిట వసూళ్లు

'మీకు ఉండడానికి ఇల్లు కావాలా..? లేదా జాగ కావాలా..? ఏది కావాలన్నా ఇప్పిస్తాం. కానీ అందుకు కొంత ఖర్చువుతుంది. తలా కొంత పోగు చేసి అందిస్తే మీకు కావాల్సింది మేం మంజూరు చేయిస్తాం' అంటూ పల్లెల్లో దళారుల రాజ్యం మళ్లీ పురుడుపోసుకుంటున్నది. ప్రభుత్వం మారడంతో ప్రలోభాల పర్వం మొదలైంది. కేసీఆర్ సర్కారులో ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉనోళ్లు, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని 'ఇది ఇప్పిస్తాం.. అది ఇప్పిస్తామని' అందినకాడికి దండుకుంటున్నారు. ఇందుకు గుండారం గ్రామంలో ఓ కాంగ్రెస్ నాయకుడి తీరే నిదర్శనంగా నిలుస్తుండగా, ఇదేం పద్ధతి అంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు.

– ఎల్లారెడ్డిపేట, జనవరి 24

గుండారంలో అగ్నికి ఆహుతైన అడవి (ఫైల్)

సిరిసిల్ల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా 2వేల హెక్టార్లు విస్తరించి ఉండగా, ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో 351హెక్టార్లు రిజర్వ్ ఫారెస్ట్ భూములున్నాయి. 1974–75లోనే అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో వెదురు మొక్కలు నాటారు. అయితే గ్రామం లో 200 ఎకరాలు రెవెన్యూ భూమి (పోరంబోకు) ఉందని, అది గ్రామంలో భూమి కావాలనుకునే వారికి పంచుతామని రెండేండ్ల క్రితం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొందరితో కలిసి అమాయక ప్రజలను మభ్యపెట్టాడు. గ్రామంలోని 230మంది నుంచి ₹వెయ్యి చొప్పున వసూలు చేశాడు. అదే సమయంలో అధికారులు హరితహారం కింద ₹లక్షలాది రూపాయలు వెచ్చించి ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. దీంతో గ్రామస్తులు ఏమైందని సదరు వ్యక్తిని అడుగడంతో ఆ మొక్కలకు నిప్పంటించి కాల్చివేశాడు. కొన్నింటిని నరికివేయడం అప్పట్లో మండలంలో కలకలం రేపగా, అధికారులు రంగంలోకి దిగారు. 8మార్చి 2021న సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

ప్రభుత్వ మారడంతో మళ్లీ వక్రబుద్ధి..

కేసీఆర్ సర్కారులో తమ ఆటలు సాగవని మిన్నకుండిపోయిన సదరు నాయకుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ వక్రబుద్ధి చూపాడు. ప్రలోభాలు, పైరవీలకు తెరలేపాడు. రెండ్రోజుల క్రితమే గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి భూమి లేనివారికి పోడు భూములు ఇప్పిస్తామని ఆశచూపాడు. ఒక్కొక్కరు ఖర్చుల నిమిత్తం ₹2వేలు అంటే మొత్తంగా ₹2లక్షల దాకా ఇవ్వాలని గ్రామస్తులతో చెప్పినట్లు సమాచారం. అయితే గతంలోనే తలా ₹వెయ్యి ఇచ్చాం.. మళ్లీ ఇప్పుడెందుకు అంటూ పలువురు తర్జనభర్జన పడుతుండగా, మరి కొందరు భూమి వస్తుందని ఆశతో డబ్బులు ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. మరికొందరు అసలు గుండారంలో పోడుభూమి ఉందా..? ఉన్నా.. ఏ ధైర్యంతో మధ్యవర్తి భూమిని ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నాడంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పోడుభూమి సమావేశానికి హాజరైన గుండారం లబ్ధిదారులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో పోడు భూముల కమిటీ చైర్మన్ బానోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో 167 మంది పోడు భూమి లబ్ధిదారులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ అధికారులతో పాటు అధికార పార్టీతో కలిసి భూలబ్ధికోసం ప్రత్యేక కార్యచరణ కోసం మాట్లాడడం జరిగింది. లబ్ధిదారుల యొక్క సంతకాలు స్వీకరించి త్వరలోనే అధికారి పార్టీ నేతలను కలవాలని రాజు నాయక్ సూచించడం జరిగింది

18:55

పోడు భూమిపై సమావేశం ఉందని విలేజ్ గ్రూప్‌లో చేసిన పోస్టు

పోడు భూమిపై నిర్వహించిన సమావేశానికి హాజరైన గ్రామస్తులు

ఇల్లు కావాలా.. దరఖాస్తు చేసుకోండి..

ఇటీవల ఆరుగ్యారెంటీల కోసం ప్రభుత్వం ఊరూరా దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే గ్రామానికి చెందిన సదరు నాయకుడు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు ఇప్పిస్తానని, దరఖాస్తు చేసుకోవాలని పలువురు మహిళలకు ఫోన్ చేసి చెప్పాడు. ఇల్లు పేరు రాసుకుంటానని, ఆధార్ కార్డు ఇవ్వాలని అడగడం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అంటే తాము చేసుకున్న దరఖాస్తు ఉత్తదేనా..? నేతలు సిఫారసు చేసినవారికే ఇల్లు ఇస్తారా..? అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పోడు భూముల్లేవు..

గుండారంలో ఎలాంటి పోడు భూమి లేదు. అటవీ భూమిని పోడు భూమిగా చూపించి పట్టాలిప్పిస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దు. అటవీ భూమిలోని చెట్లను నరికి వేసే ప్రయత్నం చేసేవారిపై కేసులవుతాయి. చట్టపరమైన చర్యలుంటాయి. భూమి ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేసినట్లు మాకు సమాచారం అందింది.

- శ్రీనివాస్‌రావు, ఎఫ్ఆర్వో

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

కొత్త చెరువులో ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ గౌతమి, చైర్‌పర్సన్ కళ

రాజన్న సిరిసిల్ల, జనవరి 24 (నమస్తే తెలంగాణ): గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. కలెక్టరేట్‌తోపాటు జిల్లా కేంద్రంలోని కొత్తచెరువు (మినీ ట్యాంక్‌బండ్) ముస్తాబవుతున్నది. 26న సాయంత్రం 5గంటల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించనున్నారు. ప్రదర్శనలను అం దరూ ఉచితంగా తిలకించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అలాగే కొత్త చెరువు వద్ద మిల్లెట్ ఫెస్టివల్‌ను జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నోరూరించే రుచులతోపాటు వివిధ రకాల ఫుడ్స్ తయారు చేయనున్నారు. కాగా, ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గౌతమి పూజారి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

గృహావసరాలకు నాణ్యమైన విద్యుత్

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి
- గోరంటాలలో సింగిల్ ఫేజ్ డీటీఆర్ ప్రారంభం

గోరంటాలలో విద్యుత్ డీటీఆర్‌ను ప్రారంభిస్తున్న కొండూరి రవీందర్‌రావు, నేతలు

గంభీరావుపేట, జనవరి 24: లోఓల్టేజీ సమస్యలు లేకుండా గృహావసరాలకు సెస్ సంస్థ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నదని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. గోరంటాలలో ₹2.70 లక్షలతో నూతనంగా సెస్ ద్వారా ఏర్పాటు చేసిన 25కేవీ విద్యుత్ డీటీఆర్‌ను బుధవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గృహ, వ్యవసాయ సాగు విద్యుత్ వినియోగం మేర అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తూ వినియోగదారులకు సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, నర్మాల సర్పంచ్ ఎడబోయిన రాజు, నాయకులు కొలుముల బాల్‌రెడ్డి, కమ్మరి రాజారాం, సురేందర్ ఉన్నారు

తమ్ముడే మోసం చేశాడని..

- మనస్తాపంతో వారం క్రితం అన్న ఆత్మహత్యాయత్నం
- చికిత్సపొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట, జనవరి 24: తమ్ముడే మోసం చేశాడని అన్న వారం క్రితం ఆత్మహత్య చేసుకోగా, దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండారం గ్రామానికి చెందిన బానోత్ నాజం(36) 12 ఏండ్ల క్రితం గ్రామంలో రెండెకరాల భూమి కొన్నాడు. అతడి తమ్ముడు గణేశ్ అన్న పేరిట పట్టా చేయిస్తానని నమ్మించి తనపేరిట చేయించుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వివాదం తలెత్తగా, ఆరు నెలల కిత్రం పెద్ద సమక్షంలో పంచాయితీ జరిగింది. నాజం తన భూమి కావాలని గణేశ్‌ను అడిగితే తనకు అప్పుగా డబ్బులు రావాల్సి ఉందని.. అవిపోగా అర ఎకరం మాత్రమే వస్తుందని ఒప్పుకొన్నాడు. ఆతర్వాత నాజం గల్ఫ్ వెళ్లాడు. తర్వాత అక్కడి నుంచి పెద్ద మనుషులకు ఫోన్ చేసి తన భూమి తనకు పట్టా చేయించాలని బతిమాలుకోగా 15రోజుల్లో చేయిస్తామని వారు హామీఇవ్వడంతో నాజం స్వదేశానికి తిరిగి వచ్చాడు. పట్టా చేయించే విషయమై పెద్దమనుషుల వద్దకు వెళ్లగా, తమ్ముడు మొండికేయడంతో మనస్తాపం చెంది వారం క్రితం పురుగుల మందు తాగగా సిరిసిల్ల దవాఖానకు తరలించారు. బుధవారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. నాజం భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

బాలకల భద్రతపై అవగాహన

చందుర్తి/ముస్తాబాద్, జనవరి 24: చందుర్తి మండలం మర్రిగడ్డలోని ఉన్నత పాఠశాల, ముస్తాబాద్ మండలం నామాపూర్‌లోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం షీ టీమ్ సభ్యులు బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. అపరిచితులతో స్నేహం చేయడంతో కలిగే నష్టాలు, ఆపద వేళల్లోపోలీస్, షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ల ఉపయోగం, సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు.

స్కూల్ టైమ్‌కు బస్సు నడిపించండి

- పాత బస్టాండ్‌లో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

సిరిసిల్ల టౌన్, జనవరి 24: స్కూల్ టైమ్‌కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ బుధవారం సిరిసిల్లలోని పాతబస్టాండ్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ మాట్లాడుతూ, సిరిసిల్ల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన విద్యార్థుల సమయానికి బస్సులు రాకపోవడంతో తరగతులకు హాజరు కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పరీక్షలు ఉన్నందున సరైన టైమ్‌కి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. స్కూల్ టైమ్‌కి అనుగుణంగా బస్సు సర్వీసులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో నాయకులు, విద్యార్థులు ధర్నా విరమించారు. ఇక్కడ జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, నరేశ్, జగన్, తిరుపతి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

పాతబస్టాండ్ వద్ద ధర్నా చేస్తున్న రవిగౌడ్, విద్యార్థులు

అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది

వేములవాడ టౌన్, జనవరి 24: అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తెలిపారు. వేములవాడ పట్టణంలోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం బుధవారం నాటికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఇక్కడ మధుమహేశ్, సీనియర్ న్యాయవాది నేరెళ్ల తిరుమల్‌గౌడ్, గొంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, ప్రతాప సంతోష్, నటరాజ్, అబ్దుల్ రఫీక్, హనుమాన్, భస్మాంగి బస్వరాజ్, తాళ్లపెల్లి ప్రశాంత్, వొడ్యాల వేణు, చల్లా సత్తయ్య, ప్రసాద్, మాధవ్, డాక్టర్ శోభారాణి, అక్షిత ఉన్నారు.

మోడల్ స్కూల్‌లో బిజినెస్ ఇన్నోవేషన్

బోయినపల్లి, జనవరి24: మండలంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ఆధ్వర్యంలో అంకురంలో భాగంగా బిజినెస్ ఇన్నోవేషన్ నిర్వహించారు. ఇందులో మొత్తం 17 టీమ్‌లు పాల్గొన్నాయి. విద్యార్థులు తాము తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పరిశీలించి ఆహారపదార్థాల్లోని పోషక విలువలను తెలుసుకున్నారు.

'నువ్వు'లో విత్తన శుద్ధిపై అవగాహన

రుద్రంగి, జనవరి 24: గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రంగి మండలం మానాలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు నువ్వుల పంటలో విత్తన శుద్ధిపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నువ్వులలో తొలిదశలో ఆశించే తెలగుళ్ల నుంచి పంటను కాపాడుకోవడానికి కిలో విత్తనానికి మూడు గ్రాముల మంకోజెబ్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. పంట తొలి దశలో రసంపీల్చే పురుగుల బారి నుంచి కాపాడుకోవడానికి ఇమిడాక్లోప్రిడ్ రెండు మిల్లీ లీటర్లు కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ ఏఈవో విజయ్, విద్యార్థులు, రైతులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి చల్మెడ పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, జనవరి 24: ఏగ్లాస్‌పూర్‌లో మాజీ సర్పంచ్ నామ రామారావు తల్లి కమలమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం పరామర్శించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీటీసీ నరసింహాచారి, సర్పంచ్ సంతోష్, నాయకులు రాఘవరెడ్డి, సంతోష్ ఉన్నారు.

భావితరాలకు ఆస్తులు సృష్టించారు

మండల పరిషత్‌లో సర్పంచులతో అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట, జనవరి24: ఐదేండ్లల్లో సర్పంచులు వారి గ్రామాలకు తరగని ఆస్తులు సృష్టించారని ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు కొనియాడారు. బుధవారం మండల పరిషత్‌లో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కదిరె భాస్కర్, తహసీల్దార్ రామచంద్రం, డీటీ జయంత్‌కుమార్, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, వైస్‌ఎంపీపీ కదిరె భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి ఉన్నారు.

తప్పిపోయిన చిన్నారి

- తల్లికి అప్పగించిన పోలీసులు

ముస్తాబాద్, జనవరి24: బాలికా దినోత్సవం రోజునే ఓ చిన్నారి తప్పిపోగా.. పోలీసులు ఆచూకీ కనుగొని తల్లికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన డొక్క స్వప్న కూతురు నందిని(3) బుధవారం ఇంటి నుంచి ఆడుకుంటూ కొంత దూరం వచ్చింది. చిన్నారి ఏడుస్తూ ఉండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఏఎస్ఐ రమణ, కానిస్టేబుళ్లు బాలశ్రీనివాస్, కుమార్ చిన్నారి వివరాలు సేకరించారు. తర్వాత చిన్నారిని ఆమె తల్లి స్వప్నకు అప్పగించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గంభీరావుపేట, జనవరి 24: లక్ష్మీపూర్‌తండాకు చెందిన నవీన్ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య బుధవారం పరామర్శించారు. నవీన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, రాజారాం, నర్సింహారెడ్డి, రాజు ఉన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

వేములవాడ, జనవరి 24: 18ఏండ్లు నిండిన యువతీయువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వేములవాడ ఆర్డీవో మధుసూదన్ సూచించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై, మాట్లాడారు. 1,151మంది నియోజకవర్గంలో ఓటరుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ప్రజలను మరింత చైతన్యవంతం చేసేందుకు గానూ గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, నేతలు ఉన్నారు.

సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

తెలంగాణ చౌక్, జనవరి 24: సైబర్ నేరాలు గురించి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ వారియర్స్ శిక్షణ నిర్వహించగా, ఆయన హాజరై, మాట్లాడారు. టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మోసపోయిన బాధితులు టోల్‌ఫ్రీ నంబర్ 1930కి సమాచారం ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.

పాఠశాలలపై కేసులు పెట్టడం సరికాదు

వేములవాడ, జనవరి24: ప్రైవేట్ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు కేసులు పెట్టడం సరికాదని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని హంసిని డీజీ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత డిసెంబర్‌లో ఓ విద్యార్థిని కింద కూర్చోబెట్టారని వారి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలపై విద్యార్థిని తండ్రి వ్యవహరించిన తీరును పరిగణిస్తూ ఈ నెల 27న పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేస్తున్నామన్నారు. ఇక్కడ పట్టణ ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షుడు నరాల దేవేందర్, చిరంజీవి, దేవేందర్, ప్రసాద్, వెంకటకృష్ణ, సంతోష్, ఉమ ఉన్నారు.

ఒకరికి రెండేళ్ల జైలు

గాంధీ చౌక్, జనవరి 24: నమ్మించి మోసం చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షతోపాటు ₹10వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్లకు చెందిన ఎల్గొండ రాజేందర్, సామల పోశెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. పట్టణంలోని భవానీరుషినగర్‌లో 300గజాల స్థలాన్ని తడుక సత్యనారాయణకు విక్రయించి, ₹4లక్షల అడ్వాన్స్ తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా.. రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో మోసపోయానని గ్రహించిన సత్యనారాయణ సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిందితులు ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో ఉండగా, పోశెట్టి మరణించారు. ఈ క్రమంలో ప్రాసిక్యూషన్ తరఫున పీపీ సందీప్ వాదించగా, కానిస్టేబుల్ రమేశ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడం తో రాజేందర్‌కు శిక్ష విధించారు.

రాజన్న సన్నిధిలో ప్రముఖులు

వేములవాడ టౌన్, జనవరి24: వేములవాడ రాజన్న బుధవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో పూజలు చేయగా, నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

అట్లాసుల పంపిణీ

వేములవాడరూరల్, జనవరి24: అనుపురం జడ్పీహెచ్ఎస్‌లో టీచర్ శంకర్ వితరణ చేసిన అట్లాసులను జడ్పీటీసీ రవి బుధవారం పంపిణీ చేశారు. మన ఊరు– మన బడిలో భాగంగా కంప్యూటర్లను సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ రాజశేఖర్, ఎంఈవో బన్నాజీ ప్రారంభించారు.